# దేవునితో నా దైనిక నడక
# 3

## ఆత్మ సంబంధమైన స్థితి (3)

ఆత్మసంబంధమైన స్థితిని చర్చించడంలో మన గత పాఠంనుండి కొనసాగించుతూ, నిజమైన భక్తిని గూర్చి మరి కొన్ని గుణగణాలను పరిశీలించుదాం:

5. మనఃపూర్వకమైన ప్రార్థన (యాకోబు 5:13-16). ఆత్మ సంబంధమైన ఎదుగుదలకు ప్రార్థన మూలరాయియై ఉంది. ఎడతెగక ప్రార్థన చేయుడి (1 థెస్స. 5:17). ప్రార్థన లేని స్థితి మన మహా గొప్ప బలహీనతయు, పాపమునైయున్నది. మన కోర్కెలు నెరవేర్చుకొనడానికి కాదు, దేవుని సంపాదించుకొనడానికి ప్రార్థన. ప్రార్థించడమంటే – ద్యూటీకి రావడం అని అర్థం. మొదట నాకు దేవుడు అవసరమయ్యాడు. ... తరువాత నేను దేవుని కోరుకున్నా... యిప్పుడు దేవుడు నాకు తప్పకుండా కావాలి. ప్రార్థించడం అంటే దేవుని గాఢంగా ఎరగడమైయుంది. ప్రార్థించడం అనంతమైన దేవుని శక్తికి మార్గం కలిగియుండడమే. విజ్ఞాపనా ప్రార్థన సంపూర్ణంగా మనకు ఒక క్రొత్త ప్రపంచమే తెరువబడినట్టుంటుంది.

6. అది దేవుడు. ఆత్మ సంబంధమైన స్థితి అనేది క్రీస్తుతో దేవునియందు జీవించే జీవితమే (కొలస్సీ. 3:1-4). క్రైస్తవ్యం "దేవుని" మతం. అది సర్వాధిపతియైన దేవుని యొక్క ఆధిపత్యం మీద కేంద్రీకరింపబడినది. "దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికొనుము" (1 తిమోతి 4:7బి). మన జీవితాలన్నీ దేవుని చిత్తం క్రింద ఉంచబడ్డాయి. దేవునియందు విశ్వాసముంచడం అంటే, ఒక ప్రత్యేకమైన విధంగా జీవించడమే. "– నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:15, 16). భక్తి అంటే మన అనుదిన జీవితాలకు దేవుని చిత్తాన్ని గ్రహించడం. నరుని దేవుడు తన స్వరూపమందు నిర్మించాడు (ఆది. 1). దేవుని విగ్రహంగా చేసే దానికంటే హీనమైన భిన్న మతావలంబనము మరొకటి లేదు. భక్తి అనేది దేవునితో నిత్యమైన దైనిక అనుబంధమైయుంది. భక్తి అనేది దేవునికి లోబడడంతో కూడినది.

నీ దినచర్యకు ఏది ముందు వెనుకలు అని ఆలోచించకు, ఏది ప్రాముఖ్యమో దానిని ముందు నిలుపుకొంటూ ఉండు. నీ దినచర్యలో దేవునికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. దేవునితో నీ దినం ఆరంభించు, మరియు దేవునితోనే దాన్ని అంతం చేయి, ఈ మధ్య దినమంతటిలో దేవునితో నడువు.

7. అది క్రీస్తు. "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి" (ఫిలిప్పీ. 2:5-8). "మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు **ఆత్మ**చేత ఆయన పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ. 3:18). క్రీస్తునందు మనము నూతన సృష్టి (2 కొరింథీ. 5:17). క్రీస్తునందు "ఆయనవలె ఉండుటకు, మనమన్ని

విషయములలో ఎదుగుదము" (ఎఫెసీ. 4:15). ఆత్మీయ భక్తి అంటే క్రీస్తు మనయందు ఏర్పడడం. క్రీస్తువలె ఉండాలని పరిశుద్ధాత్మ మనకు బోధిస్తున్నాడు. పరిశుద్ధాత్మునివలె ఉండాలని కాదు. క్రైస్తవ్యమంటే క్రీస్తు మనలో ఉండడమేనని కొలస్సీలో బోధింపబడుతోంది. క్రీస్తే చాలు, క్రీస్తు గాక యింకా అనేది లేదు! ఒకడు తన మీదను క్రీస్తుమీదను ఒకేసారి దృష్టి నిలుపలేడు. యేసు కేవలం ఒకే ఆజ్ఞ యిచ్చాడు: "నన్ను వెంబడించు."

8. అది పరిశుద్ధాత్మ. ఆత్మ లేకుండ ఒకడు ఆత్మ సంబంధి లేక భక్తుడై ఎలా ఉంటాడు? మనం నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించాం (యోహాను 3:5), ఆత్మచేత నడిపింపబడతాం (రోమా 8:14), ఆత్మచేత నింపబడతాం (ఎఫెసీ. 5:18). ఆత్మానుసారమైన మనస్సుగలవారమైయుండాలి (రోమా 8:6; KJV). ఏదియెలాగున్నా, ఆత్మ ఎన్నడును తనమీద దృష్టి నిలుపుకొనలేదు. ఆయన దేవుని మీదను క్రీస్తు మీదను దృష్టి కేంద్రీకరింపజేశాడు. ఆత్మను ఉన్నత పదవికి ఎక్కించడం ఆత్మను దూషించడమే ఔతుంది. నేడు మనమధ్య ఆత్మ యొక్క పని క్రీస్తును మహిమపరచడమే.

9. అది సంఘం. (ఎవరో ఒకరిచేత) మనమందరము ఒక్క శరీరమను సంఘము లోనికి బాప్తిస్మం పొందాం. మనమందరం కుటుంబంలో సభ్యులమైయున్నాం. ప్రతి ఆదివారాన, ఒకే సమాజముగా ప్రభువు బల్లచుట్టు చేరతాం. వ్యక్తులు సమాజం కంటె ఎత్తుగా హెచ్చింపబడిన ఏ గుంపును నిలువదు. శరీరంనుండి తుంచివేయబడిన చెయ్యి పని చేయనేరదు. నాకు నీవు కావాలి, నీకు నేను కావాలి. దేవునితో మన దైనిక నడక సంఘపు నడకయే. ఆత్మసంబంధమైన భక్తి వ్యక్తిగతమైనదైనా, బహిరంగమైనదిగా ఉంటుంది. ఒక శిశువు కుటుంబంలోనికి జన్మించింది. ఆ శిశువు పేరు, గుర్తింపు, కొనసాగింపు కుటుంబంలో మాత్రమే పొందుతుంది. ఆత్మసంబంధమైన స్థితి అనేది భక్తి పౌరజన సభకు చెందింది (కుటుంబపు దృష్టిలోనిది).

10. అది దినచర్య. జీవితం నిరంతరం దైనికమైనదే. వివాహం దైనికమైనది. పని దైనికమైనది. స్నేహము దైనికమైనది. భక్తి మన దిన ప్రయాసల్లో ప్రదర్శింపబడుతుంది. రోజులో ఏమి సంభవించినా, ప్రజలను సరిగా ట్రీట్ చేయి! ఆత్మసంబంధమైన భక్తి అనేది మనస్సు నిలుపుకొనడం జీవిత విధానాన్ని ప్రదర్శించడమైయుంది. ప్రభువు సంఘము ఒక పౌర సభకంటే ఎక్కువ సమర్పణతో కూడినదైయుండాలి! తర్ఫీదులేని సిద్ధపాటులేని సైనికులు యుద్ధమునకు పనికిరానివారై ఉంటారు! దైనిక జీవితంలో కంటె మనుష్యుడు ఆపదలలో దేవుణ్ణి ఎక్కువగా వెదకుతాడు. ఇరుకులో ఉన్నప్పుడు ప్రార్థించుమని ఎవనితోను చెప్పనవసరం లేదు! "సిద్ధపడిన" మనుష్యుడు "సిద్ధపడనవసరం" లేదు. మనం చావక ముందు మనం ఎందుకు జన్మించామో ఎరుగవలసినవారమై యున్నాం.

11. అది శిక్ష చేయడం. దిన వృద్ధికి సంబంధమైన సువార్త పడిపోతుంది; దేవుడు తాను ప్రేమించేవారిని శిక్షిస్తాడు (హెబ్రీ. 12:5–11). మంచి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. ఆత్మసంబంధమైన భక్తి సున్నితమైనది; ఆత్మసంబంధమైన భక్తి సమానంగా దృఢమైనది కూడా. ఆత్మసంబంధమైన భక్తి తన్ను తాను ఉపేక్షించుకొని సిలువను అంగీకరించునదైయుంది. రక్షణ బాధ్యతను తగ్గించేది కాదు; ఎదుగు విధానమైయుంది.

12. ఆత్మసంబంధమైన భక్తి సమతౌల్యం!

# యేసును వెంబడించుట

## (ఎఫెసీ. 1:1-14)

"యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగ యుగములకును ఒక్కటే రీతిగా ఉండును" (హెబ్రీ. 13:8).

ఒక పని పనివానికంటే శ్రేష్ఠముగా ఉండనేరదు. క్రైస్తవ్యం క్రైస్తవులకంటే ఏ మాత్రమును శ్రేష్ఠముగా ఉండదు. వారేమి ప్రకటిస్తున్నారో క్రైస్తవులు దాన్ని నమ్మాలి. మనం నమ్మేదాన్ని నిజంగా నమ్మాలి. వెంటాడే ప్రశ్నేమంటే: "మనం నిజంగా నమ్ము తున్నామా?" మనం ఎవరిమో మనమెరగాలి; మనం ఎవరిమో మనమదే అయ్యుండాలి.

ప్రస్తుతపు ప్రెసిడెంట్ పోటీలోనున్న ఒక రాజకీయవేత్త – "నైతికంగా, గర్భవిచ్ఛిత్తి నరహత్యయైయుంది." "రాజకీయంగా, నన్ను గెలిపించండి" అని కూడా అన్నాడు. యథార్థంగా, ఆ రాజకీయవేత్త తాను ఏది నమ్ముతున్నాడో దాన్ని అతడు నిజంగా నమ్మడు! రాజకీయ నాయకులలో అది చెడ్డగుణం; అది క్రైస్తవులకు దూషణవంటిది.

ఆది సంఘము తాము జీవించిన లోకానికి సువార్తను అందించారు. ఎందుకు? వారు నమ్మారు గనుక. వారి విశ్వాసం పరిపూర్ణంగా నిజమని వారెరుగుదురు. దానికి పోటి చేసేవి ఏవీలేవు, అది ఏ రాజీకి సమ్మతించదు. క్రైస్తవ్యం సత్యమైయుంటే, అప్పుడు నేను క్రైస్తవుడనైయుండాలి. నీవు కూడా క్రైస్తవుడవు కావాలి. బైబిలు సంబంధమైన క్రైస్తవ్యం ప్రత్యేకమైనదియు, కఠినమైనది, ఇరుకనైదియునై యుంది; అది నిజమును సత్యమునైయుంది. మనం దీన్ని నిజంగా నమ్ముతున్నామా?

దేవునితో మన దైనిక నడక దేవునితో క్రైస్తవ నడకయైయుంది. జీవితానికి పనిచేసే లేక పనికివచ్చే ఒక తత్వశాస్త్రం మన నాగరికతకు తప్పక అవసరం. నీ జీవితం ఏపాటిది? జీవితంలో నీ ప్రధాన గమ్యమేమి? ఈ సంగతిని ప్రభువైన యేసు తన కొండమీద ప్రసంగంలో తెలియజేశాడు (మత్తయి 5:6). జీవించే మార్గం యిదేనని ప్రభువు తెలిపాడు. ధన్యతలు మన "స్వభావ లక్షణము"; కార్యాలు ఎంత శక్తివంతమైనవో మనలో కొద్దిమంది గ్రహించుకొనగలం. దేవుడు దేవుడైయున్నట్టు నమ్మడం ఒక ప్రత్యేకమైన విధంగా జీవించడమే. "నమ్రతగల" క్రైస్తవ్యానికి యిది సమయం కాదు. గ్రేట్ కమీషన్ యింకా నిలిచియే ఉంది: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" (మార్కు 16:15). జీవితంలోని అన్ని విషయాలలో మొదట విశ్వాసం విడిపోతుంది. నీ విశ్వాసాన్ని కాపాడుకో. క్రైస్తవులు నమ్మి తీరాలి. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమున జీవము పొందునట్లును ఇవి వ్రాయబడ్డాయి" (యోహాను 20:31).

## అద్వితీయ సత్య దేవుని మనం నమ్మాలి

దేవుడు – దేవుడు – దేవుడు. ఇంతకు విషయమే దేవుడు. సర్వాధిపతి, నిత్యుడు, అనంతుడు, మార్పులేనివాడు, సర్వశక్తుడు, పరిశుద్ధుడగు దేవుడు. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది. 1:1). "ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" (ద్వితీయో. 6:4, 5). క్రీస్తు ఏమి విశ్వసించాడో క్రైస్తవులు దానినే విశ్వసిస్తారు. ఆ ఆజ్ఞ అన్నిటికంటే ప్రధానమైనదని ప్రభువైన యేసు సూచించాడు (మత్తయి 22:37–40). క్రైస్తవ్యం ప్రత్యేకమైనది, సంపూర్ణ మైనది, స్థిర నమ్మకంకలది, వేరైనవాటితో ఏకీభవించనిది. అది సత్యమై యుండాలంటే సంపూర్ణమైనదైయుండాలి. ఒక్కడే యెహోవా దేవుడున్నాడు.

దేవుడున్నట్టయితే, యింకేదీ ముఖ్యమయ్యింది కాదు; దేవుడు లేనట్టయితే ఏదైనా ఫరవాలేదు. సమస్తాన్ని ఏకంగా నిలపడానికి దేవుడు కేంద్రమైయున్నాడు. దేవుడు లేకుండ నీతి ఉండే అవకాశం లేదు – సమస్తం అంగీకరించబడతాయి. సమస్తం కలిగి దేవుని వదులుకొనడం కంటె, దేవుని కలిగియుండి సమస్తాన్ని వదులుకొనడం శ్రేష్ఠం. (దీన్ని గూర్చి ప్రభువైన యేసు మత్తయి 16:24–26లో మాట్లాడాడు). ఏ సంఘము లేక ఏ వ్యక్తి యొక్క పతనమైనా – దేవుని అధికారాన్ని, ఆయన స్థానాన్ని, వ్యక్తిని నిరాకరించడం మీద నిలిచియుంటుంది. దేవుని యొక్క అవసరత నీ సమస్య అయినప్పుడు, దేవుడు మాత్రమే నీ పరిష్కారమైయుంటాడు. గొప్ప దైవ శాస్త్రానికి గొప్ప దేవుడు అవసరమై యుంటాడు. మనమందరం దేవుని కుమారులైయుండడానికే జన్మించాం. మనమందరం దేవుని స్వరూపంలో చేయబడ్డాం. దేవుడు లేకుండ మనం లేం; మనం లేకుండా దేవుడు చేయడు. మన భక్తి జీవితాలలోని కార్యకలాపాలకు దేవుడు మూలమైయున్నాడు. యెహెజ్కేలులో అరవై సార్లుకు పైన – "నేనే యెహోవానైయున్నానని నీవు తెలిసికొనునట్లు" అని దేవుడు తెలియజేశాడు. దేవుడు లేకుంటే నరుడు ఒంటరిగా నడుస్తాడు.

వేరొక దేవుడు లేడు! పది ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ: "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" (నిర్గమ. 20:3). యోహాను 17:3 యిలా అంటుంది: "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము." సంఘం దేవునిచేత నడిపింపబడాలి! దేవుని మనం నిజంగా ఎరిగియున్నట్టయితే, మనం ఎన్నడు పాపం చేయం. నేను దేవుని గూర్చి ఏమని నిజంగా నమ్ముతున్నానో అనేదానికి నేను జీవించే విధానమే సాక్ష్యంగా ఉంది. "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ. 10:31). ఆయనను ఎరుగు. ఆయనను నమ్ము. ఆయనయందు నమ్మికయుంచు. ఆయనను ప్రేమించు. ఆయన మాట ఆలకించు. ఆయనకు లోబడు. దేవుడు సర్వాధిపతియేనా? దేవుడు చెప్పిన దానిని మనం చేస్తామా? దేవునిని ఎరిగి ఆయన చెప్పింది చేయకపోవడం నిజంగా ఆయనను ఎరగడం కాదు. దేవుడు దేవుడైయుంటే, అప్పుడు నరుడు ఆయన మాట వినాలి. "ఆలకించు," "లోబడు" అనే మాటలు హెబ్రీలో ఒక్కటే. దేవునియందు విశ్వాసముంచని నరుడు నిరుత్తరుడై యుంటాడు (రోమా 1:18–23). తెలియబడని భవిష్యత్తు ఎరిగిన దేవుని నమ్మడంలో భయపడకు. ప్రతి క్షణంలో

మార్పు కలుగుతుంది. మార్పుకు పరిష్కారం మారని వానిని ఆశ్రయించడమే. దేవుడు మారనివాడు.

## మనం యేసునందు విశ్వాసముంచాలి

**తనవంటివాడు ఆయన ఒక్కడే**

సృష్టికర్తయైన దేవుడు, యేసు (అను నామము)నందు మానవ జాతిలో ప్రవేశించాడు. ఇది సువార్త. ఏ యితర మనుష్యుడు ఈలాటి నరావతారాన్ని గూర్చి చెప్పుకోలేదు. యేసు దేవుని అద్వితీయకుమారుడు (యోహాను 3:16). పెంతెకొస్తు దినం నాటినుండి క్రైస్తవులు దీనిని ఎరిగారు, విశ్వసించారు, ప్రకటించారు (అపొ. 2). ఏదియేలాగున్నా, మన నవీన నాగరికతలో బహుత్వం చోటు చేసికొంది. సహింపు అనే పేరుతో, యేసు అనేకులలో ఒకడు అనే విషయాన్ని మన నాగరికత మూర్ఖంగా అంటుంది. "ఒక సంఘం ఎంతో మరో సంఘం కూడా అంతే మంచిది" అని సంవత్సరాలుగా మతశాఖలు నినాదాలు చేస్తున్నాయి. దీనిని వారు యింకా ముందుకు తీసికొని రాలేదు. అదే నిజమైతే, "ఒక మెస్సీయా (క్రీస్తు) ఎంతో మరో మెస్సీయా కూడా అంతే మంచివాడు," – "ఒక దేవత (దేవుడు) ఎంతో యింకో దేవత కూడా అంతే" – "అన్ని రోడ్లు పరలోకానికే నడిపిస్తాయని" చెప్పవలసియుంది. ఈ భావన లేఖనాలను ఉల్లంఘిస్తుంది; దీనికి అర్థమే లేకుండ పోతుంది! ఇద్దరు దేవతలనేవి బహు ఎక్కువైయుంటాయి. ఇద్దరు మెస్సీయాలు బహు ఎక్కువ మంది, రెండు సంఘాలు బహు ఎక్కువ! ఎఫెసీ. 4:1–6 చదువు.

చరిత్రలోని గొప్ప పురుషులలో – ఒక చరిత్రకారుడు యేసును మూడవ స్థానంలో మహమ్మదుకు మరియు సర్ ఐజక్ న్యూటన్‌కు వెనుక నిలిపాడు. డల్లస్ ఉదయపు న్యూస్ ఇటీవల యిలా చెప్పింది: "నూతన ఆత్మ సంబంధమైన స్థితి" యిప్పుడు ఒక భాగం యేసు, రెండు పాళ్లు బుద్ధుడు! ఇది హాస్యాస్పదం మాత్రమే గాక, దేవదూషణయై ఉంది కూడ. మన దైనిక నడక క్రీస్తుతోడి నడకయైయుంటుంది. చరిత్ర యావత్తులో ఆయన అత్యంత ప్రధానమైన వ్యక్తియైయున్నాడు. భూమిమీద జీవించినవారందరిలో అత్యున్నతుడైన వ్యక్తి ఆయనే. క్రైస్తవుడవై యుండడం ఎంతటి భాగ్యము!

"నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రివద్దకు రాడు" అని ప్రభువైన యేసు అన్నాడు (యోహాను 14:6). యేసు సత్యవంతుడు మాత్రమేగాక, "సత్యమునై"యున్నాడు! "ఆయన పునరుత్థానమును జీవమునై యున్నాడు" (యోహాను 11:25). "నేనే" అని ఆయన పలికినవాటిని గూర్చి చదువు. యేసువలె ఎవడును ఎన్నడును మాటలాడలేదు. "... నేను ఆయననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురు" అని ఆయన తెలిపాడు (యోహాను 8:24); "... సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32). యేసును చూస్తే తండ్రిని చూచియున్నట్టే (యోహాను 14:9). యేసు జీవాహారమైయున్నాడు (యోహాను 6:48), యేసు దేవుని

గొర్రెపిల్లయైయున్నాడు (యోహాను 1:29). యేసు మృతులలోనుండి లేపబడెను (లూకా 24:5, 6). మహమ్మదు మృతినొందాడు. బుద్ధుడు మృతిచెందాడు. యేసు సజీవుడై యున్నాడు. చనిపోయిన రక్షకునివలన ప్రయోజనమేమి? ఎంతో ఎక్కువ మంది చెప్పినట్టు – "యేసు అబద్ధికుడు, పిచ్చివాడైనా అయ్యుండాలి లేదా ప్రభువైనా అయ్యుండాలి."

కొలస్సీ ప్రస్తుతానికి తగిన పత్రికయై ఉంది. మన నాగరికతలో బహుగా అవసరమైనది అదియే అయ్యుండవచ్చు. క్రీస్తు చాలు అని పౌలు అన్నాడు. హెబ్రీయుల పత్రిక ఒక గొప్ప కారణాన్నిబట్టి వ్రాయబడింది. – యేసు ఏకైక వ్యక్తి – అని అది బోధిస్తుంది! క్రైస్తవ్యం కాంప్లికేట్ చేయబడింది కాదు: (1) దేవుడు యేసును మనకు అనుగ్రహించాడు. (2) మన దైనిక నడకలో దేవునికి యేసును తిరిగి సమర్పిస్తున్నాం. సిలువవద్ద దేవుడు ప్రతిదానికి సాహసించాడు; విశ్వాసంచేత మనం ప్రతిదానిని త్యజించుతాం. బైబిలు ప్రకారం జీవించుతూ యుక్తమైనట్లు ఉండడానికి మనకు ధైర్యముందా? యేసు క్రీస్తు మనం కోరే వ్యక్తి కాకపోవచ్చు కాని ఆయన మనకు అవసరమైన వ్యక్తియైయున్నాడు.

**ఆయన ప్రభువైయున్నాడు**

యేసు "అధికారియై"యున్నాడు. మన నాగరికత అధికారాన్ని ధిక్కరించునదై, "ప్రభువు" అనే పదాన్ని బహిష్కరించింది; అయినా అది గంభీరమైన బైబిలు పదమైయుంది. ప్రభువు అనే "ఆయనకు ఒక వ్యక్తి చెందినవాడైయుంటాడు, మరియు అతని గూర్చి ఆయన తీర్మానం చేయువాడైయుంటాడు." భూమిమీద "నాది" అని యేసు చెప్పుకునేలా ఒక అంగుళం స్థలం కూడా ఆయనకు లేదు. యేసు మనలను సృజించాడు, మనలను విమోచించాడు; ప్రతి విషయంలోను యేసు ప్రభువైయున్నాడు. యేసు యొక్క ఆధిపత్యం క్రింద ఒకడు తన దైనిక జీవితాన్ని జీవిస్తూ ఉంటాడు. పెంతెకొస్తు దినాన పేతురు తొలి సువార్త ప్రసంగాన్ని యిలా ముగిస్తాడు: "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (అపొ. 2:36). నరునికి యేసు దేవుని చివరి సంపూర్ణమైన వాక్యమైయున్నాడు (హెబ్రీ. 1:1–3). ఆ విధంగా ఒకని నోరు ఒప్పుకొనడంలో రక్షణ ఫలిస్తుంది (రోమా 10:10). యేసు సర్వానికి చాలిన ప్రభువైయున్నాడు.

దేవుడు యేసును ప్రభువుగా నియమించాడు, మనుష్యులు కాదు. మనుష్యులు ఆయనను అంగీకరించినా అంగీకరించకపోయినా, యేసు ప్రభువైయున్నాడు. ఒకనాడు "ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పు కొంటుంది" (ఫిలిప్పీ. 2:11). "అనుమానించే తోమా" తన మనస్సును నిబ్బరం చేసికోవలసి వచ్చింది. పునరుత్థానుడైన క్రీస్తు ఎదుట నిలిచి తోమా, "నా ప్రభువా, నా దేవా" అని అన్నాడు (యోహాను 20:28). మనం కూడా మన మనస్సులను సిద్ధపరచుకోవాలి. ప్రభువు అని ఒప్పుకుంటే లోబడవలసియుంటుంది. "నేను చెప్పిన మాట ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని మీరు నన్ను పిలుచుట ఎందుకు?" అని ప్రభువైన యేసు అడుగుతాడు (లూకా 6:46).

యేసు ప్రభువును, క్రీస్తును అయ్యున్నాడు. ఆయన మొదటిగా ప్రభువు! యేసును

జనులు రక్షకుడుగా, దీవించువానిగా కావాలని కోరుకుంటారు గాని – ప్రభువుగా ఆయనను నిరాకరిస్తారు. ఆయనను ప్రభువుగా అంగీకరించి ఆయనకు మనం లోబడువరకు యేసు మనకు రక్షకుడైయుండడు! ఆయన ఎవరికి ఆజ్ఞాపించలేడో వారికి ఆయన రక్షకుడై ఉండడు. క్రొత్త నిబంధనలో యేసు మెస్సీయా (రక్షకుడు) అని ఇరవై లేక అంతకంటె ఎక్కువ సార్లు ఉంది. ఆయన ప్రభువు అని నాలుగు వందల సార్లు ప్రకటింపబడ్డాడు. మన దైనిక నడక క్రీస్తుతో నడకయైయుంది. విశ్వాసాన్ని నమ్మ కత్వంనుండి వేరుచేయకు.

> –"ప్రభువా, ప్రభువా," అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి–"ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా?" అని చెప్పుదురు. అప్పుడు–"నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21–23).

"నా వద్దకు రండి" (మత్తయి 11:28–30) అనేది "నన్ను వెంబడించుడి" అనే దానితో వివరించబడింది (మత్తయి 4:19). మనం క్రీస్తుతో కూడ సిలువవేయబడి యున్నాం (గలతీ. 2:20). క్రీస్తు సారూప్యానికి మనం మార్చబడాలి (రోమా 8:29). మనం ఆయన రూపంలోనికి మార్పుచెందాలి (2 కొరింథీ. 3:18). ఆయన మాదిరిని మనం వెంబడించాలి (1 పేతురు 2:21).

> యేసు తన ప్రాణాన్ని మనకొరకు పెట్టాడు
> తన జీవాన్ని మనకు ఆయన ప్రసాదించునట్లు
> తన జీవాన్ని ఆయన మన ద్వారా యివ్వగలుగునట్లు

యేసు నాలో ఏర్పడుతున్నాడా?

### ఆయన మన రక్షకుడు

యేసు మాత్రమే మనకు రక్షణ తేగలడు; మరి యికను ఏ యితర మార్గం లేదు! గెత్సేమనేలో చెమట గొప్ప రక్త బిందువులుగా కారుతున్నంత ఆసక్తిగా ప్రార్థించిన తన కుమారునికి దేవుడు "లేదు" అనే జవాబు చెప్పినప్పుడు, "వేరే మార్గం లేదని దేవుడు" బిగ్గరగా చెప్పాడు! నరుడు పాపంలో నశించి నరక పాత్రుడుగా తీర్చబడ్డాడు. అతడు తన్ను తాను రక్షించుకోలేడు సరిగదా, రక్షణను తాను కొనలేడు కూడా. మానవుడు దేనిని చేయజాలక పోయాడో దానిని దేవుడు శరీరధారియైన యేసునందు చేసాడు. యేసు "దేవుని గొర్రెపిల్లయై"యున్నాడు. దేవుడు, దేవుడే, పాపాన్ని, మరణాన్ని, నరకాన్ని, సాతాను ఓడించడానికి లోకంలోనికి ప్రవేశించాడు. ఒకడు అందరికొరకు మృతిపొందాడు (2 కొరింథీ. 5:15). దేవుడు క్రీస్తునందు మనతో సమాధానపడ్డాడు (2 కొరింథీ. 5:19–21). మనకొరకు మనం ఏమి చేసికోలేమో, దైవం లోకంలోనికి ప్రవేశించి

దానిని చేశాడనేది సువార్త సందేశానికి పునాదియై యున్నది. క్రీస్తును తప్ప వేరేదాన్ని ప్రకటించడం ఎందుకు? ప్రసంగించడానికి యింకా ఏమీలేదు! యేసు మాత్రమే రక్షకుడు! రక్షకుడు, మెస్సీయా, క్రీస్తు అయ్యున్న యేసునందు తప్ప రక్షణ వేరెక్కడను లేదు!

కేవలం రక్షింపబడడం కంటెను పాపులకు యింకా ఎక్కువ కావాలి: వారికి రక్షకుడు కావాలి. రక్షణ యివ్వబడినట్లయితే, కేవలం ఒక్క నిమిషంలోనే పాపులు తిరిగి పాపులై ఉంటారు. విజ్ఞాపనము చేయడానికి యేసు నిరంతరం సజీవుడైయున్నాడు (హెబ్రీ. 7:25). దేవునికి మనుష్యునికి మధ్య మధ్యవర్తి యేసు మాత్రమే (1 తిమోతి 2:5). రక్షించగల మరో ఏ నామము ఆకాశము క్రింద లేదు (అపో. 4:11, 12). నిజంగా యేసు నరులను రక్షించలేదు, పాపులను రక్షించబడేవారిలా చేయడానికి వచ్చాడు. యేసుకు వెలుపల, మనం మన పాపములలోనే మృతిపొందగలం (అపో. 4:12). నిజంగా యేసు నరులను రక్షించలేదు, పాపులను రక్షించబడేవారిలా చేయడానికి వచ్చాడు. యేసుకు వెలుపల, మనం మన పాపములలోనే మృతి పొందగలం (అపో. 4:12).

"దేవుడు రైటు" అని చెప్పడానికి నేను యేసునందు విశ్వాసముంచుతున్నాను. సమస్య పాపం; దానికి జవాబు సిలువ. క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి యేసు మనకు సహాయము చేయడు – యేసే మన జీవమైయున్నాడు.

## నేడు మనం క్రైస్తవ్యంనందు నమ్మికయుంచాలి

మనకు ఎల్లప్పుడు కావలసింది నేడు మనకు కావాలి: యేసుక్రీస్తు! "క్రీస్తునందు" లేక దానికి సమానమైన పదాలను క్రొత్త నిబంధన 119 సార్లు వినియోగిస్తుంది. అది "నేడు" క్రైస్తవ్యం, "నిన్న" కాదు, "రేపు" కాదు. అన్ని కాలాలకు యేసు ఒక్కసారే మృతి పొందినట్టు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక ప్రకటించింది (7:27; 10:10). మొదటి శతాబ్దంలో ఉన్న జనులకు వారు మొదటి శతాబ్దంలో ఉన్నట్టు తెలియదు (మన క్యాలండర్ తరువాత వచ్చింది). ప్రతి శతాబ్దానికి ఏదో ఒక క్రొత్తది అవసరం లేదు, వ్యత్యాసమైనది కూడా అవసరం లేదు. "క్రైస్తవ్యం నేడు" అనేదే మొదటి శతాబ్దానికి ఉంది. మనకు కావలసిందంతా యిదే – ఎప్పటికైనా మనకు కావలసింది యిదే. నీ పాత కారులా నీవు సంఘాన్ని పునరుద్ధరించలేవు. క్రీస్తు దేవుని నిత్య జవాబైయున్నాడు. నీకు గోధుమలు కావలసివస్తే గోధుమ గింజను నాటు. నీకు క్రైస్తవ్యం కావాలనుకుంటే సువార్త బీజం నాటు (లూకా 8:11; రోమా 1:16). తాను ప్రకటించేది ఏదో దానిని సంఘం అభ్యాసం చేయాలి; క్రైస్తవులు తమ విశ్వాసాన్ని జీవితాల్లో పెట్టాలి. యేసు నిన్న మృతినొంది, ఈ ఉదయం లేపబడి, ఈ రాత్రికి తిరిగి రానున్నట్టు జీవించు!

## వచ్చి, నాతో నడువుము.

"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు, ఈ పునాది యేసు క్రీస్తే" (1 కొరింథీ. 3:11).